గంగా త్రిహారి

మల్లాది రామకృష్ణశాస్త్రి

కళను నమ్ముకొంటే పొట్ట గడవలేదు. గుడిసె వేసుకొంటే బయట శ్రీరంగనీతులు చెప్పినవారే తడికె తోసుకువచ్చి కాసు వీస మిచ్చారు. మనిషి పశువైనాడు. కర్మగనుక పడినా, విద్యల జోలికి వస్తే మాత్రం ఊరక ఉండడం జరుగదు.

అలా కదిలిన బండీ తన ఊరు చేరుకుని, ‘ేషన్ తనకోసమే అక్కడ కట్టించారనే లక్ష్యం లేకుండా, ఓ ఫర్లాంగు దాటిపోయి, అక్కడ నిక్కి నీలుగుతూ ఆగింది. అది దానికి నిత్యకృత్యం. అక్కడనుంచి గ్రామంలోకి అడ్డత్రోవ. పట్టుమని పది బారలుండదు! దిగేవాళ్లు అక్కడే దిగడం పరిపాటి. చేతనున్న టిక్కట్టు పట్టాలపక్కను పచ్చజెండా ఊపేందుకు గూటిలో కూర్చునే సరయ్య చేతికిచ్చి పోవచ్చు. దిగవలసిన వారు దిగిపోయిన తరువాత, బండి నడిపించే వాళ్లు మొగదల చేలో ఉన్న కాయాకసరూ, కూరా నారా కోసుకున్న తరువాత, ఓ కూత వేసి, వెనక్కి అడుగేసి, ‘ేషన్‌లో అప్పుడే వచ్చి ఆగినట్టు ఆగి, పొగలు గ్రక్కి, ఇబ్బడిగా కూతబెట్టి, ముందుకు సాగిపోతుంది.

తాను చేనుగట్టుచ్చుకుని, కోమటి చెన్నయ్య మిరప చేనికి అడ్డంపడి, కరణంగారి బావమరది ఘంటయ్యగారి వంగతోట చుట్టు తిరిగి, మట్టిరోడ్డెక్కాడు. నడుస్తూనే ఓ పది వంగ పిందెలు గిల్లుకున్నాడు. మట్టి రోడ్డుకు ఈ చెంపనే పెరుగుతోటకూర మళ్లున్నాయి. మొక్క నవనవలాడుతూ ఉంది. ఆ మెరాబా అంతా గాజుల వెంకటసామిది. వాడి కొడుకు బస్తీకి వేసుకెళ్లేందుకు, మోపు కడుతున్నాడు. “ఏం మావోఁ—పంచకట్టి బండెక్కి పానకం తాగబోయినావంట... మాంచి గుమాయింపు మీ దుండావ్. నిన్న రేణిరి ఏడనన్నా మళ్లెపొదు కాడ తొంగున్నావా?” అన్నాడు—దిప్పకాయ... “సంజవేళకే వద్దామంటే బండందలేదురా—”

“సంబరంలో ఉండావేమో... సంజిబం డందుతుందా?—మావోఁయి, మనూరి మరేద దక్కించావులే... పద ఊళ్లోకి... మనోళ్లందరూ బాజా బజంత్రీలతో కాసుకుండారులే... మేళం ఓయించేత్తారు.

“మరే మావోఁయి, ఎల్లకాలం నన్నిట్టానే కూరాకు పెరుకుతూ కూకుండ మంటావా?—నీవు మనువు ఒల్లకపోతే మానె—ఏ పోర గత్తెనో పెంపకం సేసుకొని దేవుడిమాన్నెం పక్క దల్లె, ఆ మూడు కుంటలూ మాకు అరణమియ్యరాదూ... సేనిస్తానంటే... బాపనపిల్లయినావరే ఒల్లుకుంటా!— అట్టాగని మా ముసిలోణ్ణి ఊ అనిపిస్తాగా... సఁయే!..'.'

“సఁయే... ఒరే రంగాయ్.... లాల్‌సాయి బెక్కడున్నాడ్రా...?”

“బస్తీకి పోబోతుండాడు. జాంకాయలు కావి డేసుకుంటుండాడు. నీ కెదరవచ్చు. ఒకేళ



ఉల్లిపాలెం డొంకను బోతడేమో. అటో అడుగెయ్. దారిలో తగలచ్చు."

డొంకంబడి పది కావిళ్ళ పోతున్నాయ్. పదమేసుకుంటూ సాయిబాబు చివరున్నాడు. తన్నుచూసి, "ఏం లింగయ్యా! ఈ గాడికి వచ్చావా?'' అన్నాడు ఆ ఊపుమీదే. తాను చెయ్యెత్తి సైగచేసి ఆపి, ''సాయిబూ... మన కో లక్ష మల్లె పూలూ, ఒక్క వెయ్యి గులా ప్పూలూ—ఓ రూపాయికి దవనం... ఓ వీశెడు మంచి గంధం బిళ్ల కావాలి. ఈపూటే చెప్పి బజానా ఇయ్యి... నీవు రాత్రికి అక్కడే దిగబడు. పది కొట్టేప్పటికల్లా ఇక్క డుండాలి. రాఘ వయ్య కొట్టుమీదికెళ్లి ఓ మాంచి సెంటు బుడ్డి—ఈ పాటిది ఖరీదెంతైనా సరే—తీసుకో ఓ వెయ్యి ఊదొత్తులూ.... రెండు సీసాలు పన్నీరూ— చెప్పినవన్నీ గుర్తుంటాయా? ఏదీ చెప్పు... ఆఁ...అంతే... ఏ ఒక్కటి మరచి పోయినా మళ్లీ నీవే పోయి రావాలి!—మాంచి సరుకట్టుకురా....ఇంద లెఖ్ఖ పట్టుకెళ్లు... కురదలా పడితే పంపుదాం...''

"లింగయ్యా, ఒక్క మునిసిలీ కంచెన్‌కోసం కాప్డి సర్కూ కావాలా?"

"ఎబ్బె...గుళ్లో ఉత్సవం కాదూ...అలంకా రానికి."

"అచ్ఛా!—"

ఇది శ్రీ మల్లాది రామకృష్ణశాస్త్రిగారు రచించిన మూడు కథలలో ఆఖరిది. మొదటిది 'ఏలేలో' (ఉగాది ప్రత్యేక సంచిక). రెండవది 'సోహం' (20-6-1962).

సాయిబాబు సాగిపోయినాడు. తాను సరా సరి ఇంటికి వెళ్లి ఇంత ఉడకేసుకు తిని, ఓ కునుకు తీసి, పొద్దు వాటారే వేళకు కామయ్యగారి ఇంటికేసి వెళ్లాడు.

కామయ్యగారి ఇల్లంటే గ్రంథాలయం.

కామయ్య పక్క పల్లెల్లో యాగ్నీకం చేయించే వాడు. పెళ్లి కాలేదు.

ఏదో ఊళ్లో అవాంతర బాంధవ్యం ప్రాప్తం కాగా, ఉన్న ఊళ్లో వచ్చి వలక్షణంగా ఉండేందుకు ఊరొప్పుకోదు కనుక, పరాయిదేశం పట్టిపోతూ, ఇల్లు ఊరికిచ్చిపోయినాడు. ఆ రోజుల్లో దాన్ని ఏం చేయడమో తెలియక ఖాళీగా అట్టే పెట్టేశారు. కరణంగారొక్కడూ ఆ అరుగు మీద కూర్చుని చుట్ట కాల్చుకునే వాడు. చుట్టూ ఏ నలుగురో ఉండనే ఉంటారు కదా... ఏదో పిచ్చాపాటీ ఆడుతూ ఉండేవాళ్లు. వాళ్లు లేన ప్పుడు కుర్రకారు జేరి, బీడీ అంటించి, పులి జూదం, దాడీ ఆడేవాళ్లు. ఒక్క పర్యాయం మటుకు ఎవరో వీధి భాగవతులు ఓరో జక్కడ బస చేశారు కాని—గబ్బిలాల తాకిడి ఎక్కువై మరో ఇంట తల దాచుకోవలసి వచ్చింది. ఆఇంటికి ఓ తాళమంటూ అన్నా లేకపోవ డంతో చీకటిరాత్రుల్లో కొంత భూత సంచారం ఉన్నట్టు భావించడం జరిగింది. చివరకు 'పుచ్చెడు కుంభం అయ్యవారు'... అంటే వాగలింగంగారు...ఆయన అంత కుంభం ఊళ్లమీద ప్రోగుజేసి—ఆ కుంభం లక్షవత్తితో అమ్మవారి పూజ చేయడంతో...ఆ పేరే రూఢి అయింది. ఆయన మంత్ర తంత్రాలు నేర్చిన వాడు కావడంతో, 'నే నుండగా ఏ భూతం వస్తుం'దని... ఒక్కడూ అవర రాత్రి అక్కడికి చడీ చప్పుడూ కాకుండా వెళ్లి, అక్కడి దొంగ ల్నక్కడే పట్టుకున్నాడు. కొంత యోచన ఉన్న వాడు కనుక ఇది వెల్లడి కావడం, గ్రామం యొక్క పరువుకూ ప్రాపకానికీ అంత మంచిది కాదని, బయటికి పొక్కనీయకుండా మాపు చేశాడు. ఊళ్లో ప్రబుద్ధులు, వాళ్లు బహుశా ఫలానా ఫలానా అయి ఉంటారని ఊహించు కున్నా, అయ్యవారు చెప్పకపోవడంతో పోనీలే, మనకెందుకు, ఎవరి పాపాన వాళ్లు పోతారు అనుకొని ఊరుకున్నారు. ఆ నా టి నుంచి ఆ ఇంటి, కా ఈతి బాధ తప్పింది.

ఆ ప్రాంతాల్లోనే ఎన్నికలంటూ రావడం, అందుకోసం పొరుగూరునుంచి ఓ పెద్ద మనిషి పదిమంది బలగంతో అట్టహాసంగా వచ్చి గ్రామం అంతా కలిసికట్టుగా తనకు సాయపడా లని ప్రాధేయపడటంతో, ఇదే సమయం అనుకుని కరణంగారు ఆయన్ని కదలేయడం, ఆయన సరేనని తప్పనిసరిగా ఇల్లు శుభ్రంగా మరమ్మతు చేయించి, కావలసిన గ్రంథాలూ, కలప సామానూ వగైరా కొనిచ్చి 'శాంతా మల్లీశ్వర గ్రంథాలయమూ' — అని ఫలకం చెక్కించి, ఇక్కడ ఓ పూలదండ వేయించుకోవడంతో, చివరకు ఆ ఆసామీ నెగ్గ లేకపోయినాడనుకోండి. దానితో మనకేం నిమిత్తం ? కామయ్యగారింటికి ఓ కళంటూ వచ్చి, రాత్రిపూట దీపం వెలిగి, గ్రామంలో నలుగురూ అక్కడే జేరడం... కొందరు మరీ పొద్దుపోయే దాకా చీట్లాడుతూ కూర్చోడం... అది ఊరికి నడిబొడ్డయింది.

తాను అక్కడికి జేరుకున్నాడు.

కరణంగారు చూసి కనుబొమ లెగరేసి పలుకరించారు.

కుర్రకారు పేకాటలో ఉండే, ఏంజేసుకొచ్చా వని కేకవేశారు.

తాను చెప్పాడు... 'ఆవిడ మహా యోగ్యురాలు, మంచి భక్తురాలు.

ఆవిడను చూడటంతోనే యీ కులంలో ఈ మనిషి పుట్టాల్సినది కా దనిపించింది. ప్రతి మాటకూ చిత్తం చిత్తమంటుంది. చేయెత్తి మొక్కుతుంది. నన్నో పెద్ద పండితుణ్ణి చూసి నట్టు చూసింది. కాదు మొర్రో అన్నా, వినిపించుకోందే!—ఆ ఇంటికి ఎవ రెళ్లినా, అమిత మర్యాదా, తగని గౌరవమూ... అందులో బ్రాహ్మణులంటే ఇహ చెప్పనా—

మాది బ్రాహ్మణ అగ్రహారం అన్నాను.

వచ్చిన పనేమిటో ఒక్క ముక్కలో చెప్పాను.

నీవు తప్పకుండా రావాలి సుమీ... పెద్ద లందరూ సంతోషిస్తారు అన్నాను.

చిత్తం చిత్తమని ఒకసారికి ముమ్మారంది తన జన్మ తరించిందంది.

స్వామివారి ఆలయంలో రేపు అలంకారం అంతా తన ఖర్చు మీదనే జరగాలి, తన కా సుకృతం దక్కనివ్వాలి అని ప్రాధేయపడ్డది.

సరే అన్నాను.

రేపు సాయంకాలానికల్లా వస్తుంది.'

కరణంగారు-'ఆరి నీ తస్సదియ్యా. భగీరథుల వారల్లే గంగను దింపావే!— పెళ్లి తెల్లమొగం వేసుకు తిరిగి వస్తావని, పిల్లలందరూ విస్తుపోయి కొల్పారు. భేష్.... ఓ. కాగితమ్ముక్కం దుకో...జాబితా వేద్దాం... ఏపాటి వసూ లవ లంటావ్?'

తాను—'ఊరిసొత్తు పైసా అక్కర్లేదు. గుళ్లో అలంకారానికి సరిపోయేది ఆవిడే పంపింది.

పై ఖర్చు నా మీ దేయించండి.

సాధించుకొచ్చాననే సంతోషంతోబాటు—

రేపు ఒక్క రోజుకు—

నాకు పెద్దరిక మిస్తారా... యజ్ఞం చేయించి నంత ఫలం!

పైగా.... నా ఇంట జరిగే శుభ కార్యా లేమున్నాయ్ గనుక...?

కొన్ని ముందుకు త్రోసి, సందడిగా తిరగ నిస్తే మీకు పుణ్య ముంటుంది.'

అందరూ—'అదే మా అభిప్రాయం....

వయసులో పెద్ద పెట్టున మేజువాణీలు చేసిన మనిషి...

పట్నాలన్నీ చూసిన మనిషి...

తప్పి తలకెత్తుతా మన్నా, తన కిష్టమైతేనే కాని, కదిలేది కాదట.

ఈ నడుమ బస్తీవాళ్లే కొందరు వెళ్లి అడిగితే—ఉహుఁ—అని ముక్తసరిగా జవాబు చెప్పి పంపేసిందట!

ఆవిడేమిటి—ఈ కుగ్రామం రావడ మేమిటి—రాదని ఖాయం చేసుకునే విస్తు పొమ్మన్నాం.

నమ్మూ తందంటే-నిజంగా వస్తానన్నదంటే— మన గ్రామంమీద ఇంత ఆదరణ చూపిం చిందంటే నమ్మ శక్యంగాకుండా ఉంది. నీవుగాని మాతో టొకాయించడం లేదుగద?'

తాను-'రేపు బండి వేళకు నేనే బండి కట్టుకు వెళ్తాను.

పాంథులు

చిత్రం—తి. సత్యనారాయణ (వంగం)

మీరెవ్వరూ అక్కర్లేదు.

వెంటబెట్టుకు రాకపోతినో—బండి అక్కడే వదిలిపెట్టి ఏ కాశీయో పోతాను గాని మళ్లీ ఊళ్లో మొగం చూపించను.

అందాకా ఎందుకు—రేపు లాల్ సాయేబు బస్తీనుంచి రానీయండి—మీకే తెలుస్తుంది... వాడు రాంగానే యావన్మందీ నడుం కట్టు కుంటేకాని—గుళ్లో అలంకారం ఆవేళ్టికి పూర్తి కాదు.'

అందరూ సరే నన్నారు.

తెల్లారేటప్పటికల్లా—ఆలయ ప్రాకారానికీ ఈ ఇంటికీ సున్నం కొట్టేస్తా నన్నాడు కరణంగారు. దారంతా తోరణాలు కట్టేస్తా నన్నాడు మేరతాళాల్తే. ఎదురు రామా

అన్నాడు. ఆయన మర్యాదలతో ఆహ్వానించమా అన్నాడు. చుట్టుప్రక్కల వదూళ్లకుపోయి పిలిచి రావాలన్నాడు. చీకటితో మనవాళ్లను బస్తీకితరిమి అక్కడ ఎవరికాళ్లో పట్టుకొని, పెద్ద సమ్మాన పత్రిక వ్రాయించి-ఓ వెయ్యి కాగితాలు రెండు ఝామలకల్లా తెప్పించవా అన్నాడు.

ఆవిడను మళ్లీ బండెక్కించేదాకా అంతా పెత్తనం నీదే.

ఆరంభించింది నీవు. నీవే సానుకూలం చెయ్ అన్నారు.

తనకు మటుకు అంతకంటె ఏంకావాలి? ఇంటికి చేరుకునేటప్పటికి పొద్దోయింది. వర్కించుకున్నాడు కాని, ముద్ద నోటికి పోయింది కాదు. ఇన్నేళ్లబట్టీ ఉంటూవున్నా ఇల్లేమిటో ఇవాళ బావురుమంటూవున్నట్టుంది. చిన్న రోజులంతా—అప్పటి—అనుక్షణమూ జ్ఞాపకం వస్తూంది. 'రాజు... చూసిన కళ్లతో ... చూస్తే...' అన్నట్టుంది తనస్థితి... తానక్కడ, ఇవా, ఒక్క క్షణం కూడా ఉండలేనేమో

గంగా-లహరి

అనిపించింది... ఉత్తరాపోశనం పట్టి లేచాడు.

సద్గతి ప్రకారమైతే—ఆ పూటకు ఏమీ పుచ్చుకోకూడదు. తానేమంత శ్రోత్రియుడా? తన కా పట్టింపు-ఆ పట్టింపేకాదు, ఏ పట్టింపూ లేదు. షావుకారింటికి పోయి, వాలు గరటివళ్లు తెచ్చుకుని—అహా అక్కడే వాటిని పుచ్చుకుని—ఇంత మజ్జిగ దాహం పుచ్చుకుంటే సరి—అనుకుని బయలుదేరాడు.

షావుకారు చెన్నయ్య దుకాణం—కుని—అరుగుమీద రోజులో చూసి, చిఠా వ్రాసు కుంటున్నాడు. 'కూచో బావా' అన్నాడు. వచ్చాడు. 'పల్లెకోన బోయినావంట—నీవక్కడ యున్నారం— ఏంజేసుకొచ్చావ్!' అని కదలే శాడు... వ్యవహారం పొక్కుపరచుకొచ్చానని చెప్పి.... 'నీ పద్దెంత'న్నాడు తాను—

'ఆరి వెర్రి బామ్మడా...విన్నవ్రాకపోతివి : దస్త్రంతా ఊరిమీద పరిచా...గల్లా ఖాళీగా ఉండ్రాదని—ఒక్క కరుకట్టెబెట్టా—లేదంటం బావోదు గమక—ఓ రాక్కానివేసి అది నీకు జమే స్తాలే...'

'బావా!—ఆ రూపాయితో ఎన్నిసార్లు బరి కావో—నీ, రొంటిసిరి, వాకం టేనుగాని—బద్ధిరంగా నీవే అట్టిపెట్టుకో! ఆ గల్లాలో ఉంటె పిల్లల్ని పెడుతుంది....! ఖర్చంతా నేనే పెట్టుకుంటున్నాలే—'

'నీ అయ్యమీ దొట్టు—'

'నీమీ దొట్టు—'

'అహా.... ముందుకు దూకినా బామ్మడే దూకాలిగాని, టోకరాలు లెక్కేసేవోళ్లం—మాకు తరమా—కూకున్నకాడిమంచి లెగవలేం!— ఇదిగో బావోయ్—ఈ దెబ్బ తో నీ పేరు వదూళ్లకు పాకుతుంది. ఎందుకు మొగ్గావో—ఎంతైనా కాని వెనకాడద్దు—ఫెళ్లుమనేట్టుండాలి... సమయం వచ్చింది గమక మంచినీళ్లట్టు ఖర్చెట్టాలి—నేనువ్వాను...! ఎందుకన్నా మంచిది—ఓ ఇన్నూరు దగ్గరుంచుకోరాదూ...అప్పుడు అద్దద్దా అనడం కంటె—నీ సిత్తమొచ్చినప్పుడు, ఓ గీతగీకి పీటం టించి, యీడ పారేద్దువుగాని... మా సేనువక్క సేనూ, నీవేడకు బోతవ్... ఉన్న పావలావరకా ఊరిమీద పర్చుకుని నేనేడకు బోత!—ఏం?'

'అరి నీ యిల్లు దీసి మేడెయ్యా!—ఇంతకు ముందేగా—సొమ్ము, విందుకుం దంటివి?—'

'అయితేమటుకు, నీకవసరం అంటే—అందులో, నీ పరువుతో కూడిన పనంటే, పుట్టిం చద్దా—మా అత్తమ్మందే— దావ్దగ్గిర, దస్త్రంది! కాతాలో కలపవే, అంటే, వడ్డీ దాహం—అణాకు, తక్కువ పలకవంటుంది—ఆ యిచ్చేదన్నా, కాగితంమీ దివ్వదు— ఏదో శాల్తీ పెట్టమంటుంది— దాంతో, పెద్ద గొడవొచ్చి పోయిందనుకో— నిగ్గవక—దాని కాళ్లట్టు కున్నా, యిప్పిస్తా—ఓ సైసా, రాసితీసేయిస్తా ఏర్పాటుచెయ్యవా , బావా—'

'వద్దులే...మూడేళ్లనంట మూలుగుతూంది. అంతగా కావల్సి వచ్చి, కాకివేత కబురంపావో—చిట్టూరి రామయ్య కారుమీదేసి పంపుతాడు—

'అదీ వాల్ రైటు—బావోయ్. మాటొచ్చింది గమక అంటువ్నా గాని, మరెక్కడవబోకు... మన రాగవయ్య— మనిషి మంచోడే—కాని, ఎర్ర కోమటి—ఎత్తరాని ఎత్తులకు, బోతాడు... పది వంచులేగా, యీడయ్య, యిచ్చిపోత! యీ దేనా, పట్నాలు కొనేస్తవంటడు— మా మేన మామ బామ్మరదే కాదంటయ్యా, యీడు!—యీ మధ్దిన, మరింతాతుకుపోయి, దస్తావేది కాగితాలు, దస్త్ర... —ఏదో దగాకోలు చేస్తు న్నాడంట— ఎప్పుడో తింటాడు—! బావోయ్ అడికి, గల్లా తోలిపెట్టనప్పుడు—అన్నీ, పిల్లర వోళ్లే, ఐచ్చుకో—ఏ సిక్కు, ఉండదు—మనో డివి గమక, సెప్పాల్సొచ్చింది— ఎంతపెద్దా, అడూ మంచోడే— కుడి ఎడమా అంటూ,

నన్‌జన్‌గూడు ఔషధములకు ఒక టవునుకు ఒక స్టాకిస్టును ఆహ్వానించెదము

పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరగబోతున్నదిన్నీ, మీ సరియైన చర్యను గురించిన్నీ మీరు తెలుసుకొన గోరినట్లయితే ఒక పోస్టుకార్డు పైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, పేరు వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి మీరు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోని మీ యొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, మీ వ్యవహారములో మీకు జయము కలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, విధి విక్షేపములు, లాటరీ, ఆకస్మాత్తు ద్రవ్య లాభము మొదలగు వానిని గురించి స్పష్టంగా మాసవారీగా వ్రాసి రు.—1—25 లకు మాత్రము వి. పి. గా పంపగలము వి. పి. చార్జీలు ప్రత్యేకం. దుష్టగ్రహము లేవయినా వున్నయెడల శాంతిచేయువిధానం కూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంప బడును. మేము పంపిన ఫోగట్టా మీకు తృప్తిగా మండనియెడల పైకం వాపసు చేయ బడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు, ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. Dev Dutt Shastri, Raj Jyotishi (AW) Jullundur City

చూస్తాడులే— నీకు మట్టుకు, అట్లా చెయ్య డేమోలే!—'

'ఔనులే...చెన్నయ్యా! యింట్లో మజ్జిగె మన్నా ఉందా?—'

'ఓఁ—దానికేం భాగ్యం... రెండు పత్తప్పాలా వుంది... పుచ్చుకుంటావా? అత్తమ్మోవ్!— ఓ అత్తమ్మా—ఓ గాజు గళాసెడు, చల్లని ళ్ళట్టుకురా...'

'అయ్యొ నాయనా!-ఓ గెంటకు ముందొస్తే బాగుండిపోను! దీనికేం పెడువుకాలం— పేటు కాలం, వచ్చిందో—పిల్లి మూతెట్టింది.. గుంటలో బోసేసి... గొల్ల రత్నాంని, కేకేసి, ఓ సోలెడు పాలుచ్చుకోవా ?

ఒరే పెన్నాయ్-ఓ పెటాకు పక్కెర తూని య్యరా... ఓ పిటికెడు కొసరెయ్యడం మర్చి బోయ్యేవు.... అవలే, మతిమరుపోడివి...

అబ్బాయ్ లింగయ్యా! పల్లెకోన్నుంచి, సొన్ని రప్పిస్తున్నావంటగా—

రేపు మాపటికీ, గుళ్ళో—మేళం అంటగా...

ఆడోళ్లకీ సోటుంటుందా?—

ఎన్నడో... నాళం వోరింటో పెళ్ళిలో చూశా—

యిప్పటిక్కళ్లకు కట్టినట్టుంది..కిటకిటలాడి పోయారు!—విచ్చుకాను, విసిరేశారనుకో.... ఎంత సొమ్ము ఎంతసొమ్ము...!

నాకోమారు సూపించవూ... పదడుగులేస్తే కాళ్ళు గుదులు కడతాయ్—నేత్రాలేమగాని... బాబ్బాబు..మవింటికాడికి—ఓపాలీ, వెంటబెట్టుకు రావూ... పండు తాంబూలమిచ్చుకుంటా—'

'ఓపిక చేసుకు నీవే రారాదూ—గుళ్ళోకొచ్చిన పుణ్యమూ ఉంటుంది! చుట్టూ చెంగాయి మడత తీసి— ఉన్న సరుకు లెట్టుకురా—పదూళ్ళ జనం వస్తూంది... అందరిలో గమకంగా కనబడాలి... అదిగో చెన్నయ్య మేనత్తంటే... ఎత్తెడు బంగారం కనబడాలి...'

'ఆ—యిదోటి పెట్టావ్... మాయింట సింతపండు కట్టాలే కాని, సిన్నం ఎత్తు బంగార మెక్కడిది.... ఉన్న పదో పాతికో, కొట్టు మీదుంది... ఏ రోజొచ్చిన సిల్లర, టొక్క డానికే సరిపాయె.... మునుపు ఎప్పుడో పెట్టుకున్న ప్రాణం కాదూ...ఆ అలవాటు మానలేక... మాయ సరుకులు వేసుకుంటా... అమ్మితే అర్దణా రాదూ... పోన్లే నీమాటెందుకు కాదనాలి... ఓపాలి యింత సింతపండు రాసి—అవే వేసుకొస్తా... తప్పకుండా వస్తాన్లే... అబ్బాయ్... పిల్లోళ్ళు.... పొద్దున్నే, పంపుతావని, దాంతో చెప్పనా... అణాకు, పద్దెందుకు కాని—మూడు సొన్తకాల కెక్కాలి... అవికూడా, రొక్కమే పంపుదూ...'

—అక్కడనుంచి, కదిలాడు: ఆలయానికి వచ్చాడు:

అక్కడ కోలాహలంగా ఉంది... ఓ చెంపనుంచి సున్నం కొట్టేస్తున్నారు... అక్కడే, మంటపంలో, ఓ స్తంభాని, కామకొని కూచుని— ఎప్పుడో కునుకు తీశాడు—ఖరాగా ఒక్కటే ఒక్క కునుకు—



బృందావన గార్డెన్స్ (మైసూరు) ఫోటో—వి. కృష్ణమూర్తి (రాజమండ్రి)

మళ్లీ మామూలు వేలకు మెలకువ వచ్చింది. అనుష్టానం రవ్వంతా వేగిరం కానిచ్చుకుని— గుళ్ళోకే, పోయి కూర్చున్నాడు... బస్తీనుంచి సాయేబు పూలట్టుకు రావడంతో యిహ ఆ పనిలోపడి... ఆ పూటకు, అక్కడి, పులగమే, యింత పుచ్చుకుని—నాలుగున్నర, ఆయేసరికల్లా, ఆలయ ముఖ మంటపం, పూలపందిరి చేశాడు... యీలోగా రోడ్డుమీద, అలంకారం యీపత్తూ కూడా, పూర్తయింది... యిహ అప్పుడు కొంపకు బోయి, మళ్లీ స్నానంచేసి, రత్తమ్మ కట్టి బెట్టిన పంచెల చాపు కట్టుకుని, యిహ, స్టేషన్‌కు పోవాలి, అనుకొంటూండగా, కరణంగా రొచ్చి... 'కాబోయే మంత్రిగారు—పిలిపేశాడు లింగయ్యా. ఎలాగూ, గుళ్ళోకి వెళుతున్నాం, గమక, దేముడి ముందు, నేను, ఖరారు చేయాలట... నిన్ను గెలిపిస్తామని...! లేకపోతే, తను, రానట్టేనట.., సమయంచూసి, కుతిక్కేశాడు: అపలాయన్ని కోరడం, మంది, బుద్ధి తక్కువ—యిప్పుడేం చేద్దాం—' అన్నాడు.

తాను-'యిప్పు,డొదులుకుంటేమటుకు,బాగుండదు—అలాగే, చేతులో చెయ్యివేయ్—మన గ్రామం, ఖరారే.... యీ ఉత్సవం అయిం తరువాత, పొరుగూరి వాళ్లతో, చల్లగా అంటించు—పీడిల్లా చేశాడని...అక్కడ ఒక్క ఓటు తెగదు!— ఎన్నికలు అయేదాకా, వూరుకుండి అప్పుడు, మొగాన, అనేయచ్చు...నాన్నా, తాన శాస్తి చేశాంరా....—అని...'

బాగుంది అన్నాడు కరణంగారు.

తాను స్టేషన్‌కు పోయినాడు....

రత్తమ్మా, అంకాలూ, దిగారు:

ఊళ్ళోకి యథావిధిగా మేళతాళాల్తో—ఉత్సవంగా తీసుకు వచ్చారు.... 'మాకు బస ఎక్కడయ్యా' అంది:

'మన యింట్లోనే...'

—తన యింటికి తీసుకు వెళ్లాడు:

'రత్తమ్మా—ఎందుకూ! బ్రాహ్మణ పుటక, పుట్టానేగాని—నానోటికి శుద్ధి—బద్ధీ లేకపోయింది.. నేనాడినవన్నీ, అబద్ధాలు!—నాకు పెళ్లీ పేరంటమూ, లేదు. ఒంటిగట్టువాణ్ణి... నీ ఆదరణలో పడిపోయి, వచ్చేప్పుడన్నా నీతో, నిజంచెప్పే ధైర్యం నాకు లేకపోయింది... నీ మొగం, చూడలేక పోతున్నాను—!' అన్నాడు:

అంకాలు నవ్వుతూ...

'అయ్యా, మీమొగం చూడగానే మారత్తాంకు అంతా అప్పుడే అర్థమయింది...మీరు వెళ్ళగానే నాతో అందిలెండి.... వారు, మాపనందుగా, కవిత్వం చెప్పారురా, అని... మీరు, నిజంగా, గృహస్తే అయిఉంటే, మా యింటికి వచ్చి... యింటిదగ్గర, ఏ సుఖమూ లేదని, యింటావిడను ఆడిపోసుకు, నుండేవారు... అల్లా, పొగడ్త మొదలెట్టారు.... చిక్కిపోయారు!' అన్నాడు.

రత్నమ్మ కూడా అతి ప్రసన్నంగా—

'మీరు కవిత్వం చెప్పి నాకు ఎంతో మేలు చేశారయ్యా!

నేను మా కులాన కాక మీ కులాన పుట్టి,

తగిన ఈడున మీ ఇంటికి కోడలినై వస్తే, ఎంత సుఖపడి ఉందునో అనిపించిందయ్యా!

మీ మాటలకు ముచ్చటపడి, మీ కలా సేవ చేశాను.

మీఅమాయకత్వం చూసి,మీకు మ్రొక్కాను... మనకు వచ్చే జన్మంటూ ఉంటే...'

—అలా అంటూ అంతలో మాట మార్చి 'అంకాలూ మనవాళ్ల బండొచ్చిందేమో చూసిరా.

'అయ్యా! ఇంతదూరం వచ్చినందుకు, ఇంత మంది పెద్ద లిక్కడ చేరుతున్నందుకు మా విద్య కొంత చూపించాలి కదా! నేను గజ్జె కట్టేందుకు ఆ ఓపికలేదు. కట్టినా శక్తి కట్టదు.

మొన్న వంటారా—అదేదో ఆవేశం.

తెచ్చుకుంటే వచ్చేదికాదు. దేవుడల్లే మీ రొచ్చారు. ఒళ్లు మరిచిపోయాను.

ఆ ఊళ్లో ఆ ఊళ్లో నా దగ్గిర విద్య చెప్పుకున్న పలుగు రయిదుగు రున్నారు. వాళ్ల హంగుతో వస్తున్నారు. ఓ గంటసేపు గజ్జె కట్టిస్తాను. సభా మర్యాదగా ఉంటుంది!'

తామా అంకాలూ పోయి, ఆ వచ్చినవాళ్లకు గ్రంథాలయంలో విడిదిచ్చి, ఒక్క పావుగంటలో సిద్ధం కమ్మని,ఆలయానికి వచ్చేయమని చెప్పారు. తిరిగి ఇంటికి వచ్చి రత్తమ్మను వెంటబెట్టుకుని ఆలయానికి బయలుదేరారు. రత్తమ్మ పెద్ద ముత్తయిదువకుమల్లే ఉంది. రత్తమ్మ సరసన తాము నడుస్తూంటే ఆవిడన్నట్టే నిజంగా తన కులంలోనే పుట్టి ఇద్దరూ ఓ ఇంటివారై యుంటే నిత్యమూ ఇలా సంజెవేళ ఆలయానికి వెళ్లుతూంటే మరో జన్మంటూ ఉంటే...

తాము అందరూ ఆలయానికి చేరుకున్నారు.

అన్ని మర్యాదలూ సక్రమంగా మహా వైభవంగా జరిగినవి. కాబోయే మంత్రి గంభీరోపన్యాసం ఇచ్చాడు. ఈ ఎన్నికలై తామందరూ పదవికి వచ్చాక, భారీ ఎత్తున ఓ పాఠశాలంటూ పెట్టి దానికి ఈ రాకేందువదనగారిని ప్రధాన ఆచార్యాణిగా నియమించే ఉద్దేశ్యం తనకు గట్టిగా ఉందని వెల్లడించాడు. అందరూ ఆమోదించారు.

కరణంగారు తడుముకోకుండా సన్మానపత్రిక చదివారు.

తాము రత్తమ్మ మెళ్లో మాలవేశాడు. అందరికీ పన్నీరు జల్లాడు.

రత్తమ్మ అతివినయంగా, అతి సరసంగా ఓ పది నిమిషాలు మాట్లాడింది.

'ఆనాడు క్షేత్రజ్ఞులవారు మధుర తంజావూరు ప్రభువులతో ఏమని సెలవిచ్చారటంటే, ఎంతకాలం మీ ఉభయులూ ఇలా లలితకళలను ఆరాధిస్తారో, అంతకాలం మీ రాజ్యం సుస్థిరం. అవి మరచిపోయి కత్తులు దూశారో చరిత్రలో శిథిలాలుమాత్రం మిగులుతాయి.

చివరకు వారన్నట్టుగానే అయింది.

అందరికీ తెలిసిందేకదా! ఈనాడు ప్రభుత్వం చేసే ప్రజలూ మళ్లా వెనకటి మర్యాదలన్నీ పునరుద్ధరించుదామనడం. అది వినేందుకే బహు ముద్దుగా ఉంది.

కాని ఇలాంటి సత్కార్యాలు ఎన్నికల ఫలితాల మీద ఆధారపడటం చూడగా ఇది అయ్యేపని కాదేమో అనిపిస్తూంది.

నేడున్నవారు విశ్రాంతి తీసుకోవచ్చు.

వారిబదులు ఏ బొరంగజేబులో రావచ్చు.

అప్పు డేమవుతుంది, ఇప్పుడిలా అంకురార్పణ జరిగిందన్న సంబరంపోయి, వాటి నామరూపాలే లేకుండా పోవచ్చు.

ఇందరు పెద్దలు ఇక్కడికి దయచేశారు గనుక—నాకు తోచింది మనవి చేస్తాను. లోప మేమన్నా ఉంటే అది నా బుద్ధిలోపం.

నేను అజ్ఞానురాల్ని, అక్షరజ్ఞానం లేనిదాన్ని. రాజకీయాలంటే ముక్కూ మొగం తెలియనిదాన్ని.

మన్నించి నా మనవి ఆలకించండి!

మనలో ఎలాంటివారికైనా ఆలయం అంటే అతిపవిత్రం

వాటిని మనం సర్కారు ఇలాకా చేశాం.

ఆలయ పెత్తనం మాటూ, బాటూ నేమకున్నవారి పరం జేశాము.

ఏ నాటకమో, సినీమావో లాగా టిక్కట్లు కొనుక్కుంటున్నాం. బిళ్ల బంట్రోతులకు వణికి పోతున్నాం. ధర్మకర్తల్ని కోరట్లకెక్కిస్తున్నాం... దాన్నోఉద్యోగం క్రిందకట్టి పూడదీయిస్తున్నాం.

ఇది ఎన్నడన్నా ఉందా?

ఆదాయమన్న మినహాయింపు తప్ప దేవుడికి వెనకటి సరువుందా? ఇది మీకు బావుందా?

ఇన్నివందల ఏళ్లాయె. ఆలయాలు ప్రజల పరంగా ఉండలేదా—పోనీండి, చేతులు దాటి పోయింది. మనమేం చేయలేం!

ఈ లలిత కళలన్నా ప్రజల్లో సర్వస్వామ్యాలతో నిలిచిపోతాయేమో అనుకుంటే, వాటికి కూడా ఆలయాలకు పట్టిన యోగమే పట్టేట్టుంది. వాటిమీద సర్కారు ముద్రపడ్డదో మరి మీకు ఆరూపాన దక్కవ్.

అగ్రాసనంమీద ఉన్న పెద్దలు ఇంతకుముందు సెలవిచ్చింది తామందరూ ఆలకించారు. వారి సంకల్పం దొడ్డది.

కాని వారికి ఉత్సాహమే తప్ప, ఈ విద్యా విషయం రవంత కూడా ఆకళింపున్నట్టు నాకు తోచలేదు. వారికి మనవి చేసుకుంటాను. తమందరూ కూడా చిత్తగించండి.

అయ్యా, కొన్ని విద్యలు, పెట్టుబడి అక్కర లేకుండా అభ్యసించవలసినవి, వినయంతో కాని సాధించరానివి. గురువు కృప ఉంటేనే కాని రాణించలేనివి.

నాట్యం, సంగీతం ఇత్యాదులు అలాటివి అని పెద్ద లంటారు!

వీటికి గురుకులవాసం పెద్ద లేర్పరిచిన సంప్రదాయం.

గురువుమీద గురి, లక్ష్యం విద్యార్థికి అభివృద్ధి. విద్యపూర్తి అయిందని గురువు దీవించిన పిమ్మట పట్టా ఇచ్చేది ప్రభుత్వం కారాదు—ప్రజలు!

ఆ బడి చదువు గుమాస్తాలకు, వీళ్లకుకాదు.

నాకాన్

నేటినుండి ఉబ్బసపు వ్యాధితో బాధపడనవసరంలేదు. ఈవ్యాధి నిర్మూలనకుగాను 30 సం.ల పరిశోధనా ఫలితముగా లభ్యపరచుకొనబడి పరమ హంస క్రియలగు మూలికలతో తయారైన ఆయుర్వేదవుషధం. ఎంత మొండివ్యాధికైనను తక్షణమే బాధ నివారింపజేయుటయే గాక కొంత కాలము సేవించిన తిరిగి చూపెట్టదు.

8 గ్రా. సీసా రు. 3—75. పోస్టేజి ప్రత్యేకము

ఇండియన్ మెడిసన్‌హౌస్,

విజయవాడ—2.

తాంబూలములకు

యాలక్కాయ,లవంగము యిప్పుడు అక్కరలేదు.

రూచి

సుగంధ ద్రవ్య సముదాయము.

పచ్చకర్పూరం, కుంకు పువ్వు చేర్చబడినది.

అన్ని కిరాణా కొట్లలో దొరుకును.

కిళ్లీకొట్లలో వాడబడుచున్నది.

¼ పౌ. రు. 3—25, పోస్టేజి అదనం.

నానాకాన్మటిక్సు, విజయవాడ—2.

ఉచితము

మా 'బాల్‌కళాఫ్ మానె నం. 999 క్రమంతప్పకుండా వాడితే వెంట్రుకలు నల్లగా వుండును. వెంట్రుకలను పెంచి బట్టతలపోగొట్టి మెదడుకు, కండ్లకు చల్లదనము కలిగించును. ధర సీసా రు. 2—50 పోస్టేజి రు. 1—50. పూర్తికోర్సు 3 సీసాలు ధర రూ. 6—75. ఈ మానెను వ్యాప్తి పరిచేందుకు ఒక అందమైన బొమ్మల రిస్టువాచి, ఒక మ్యాగోల్డు వుంగరం ఒక్కొక్క సీసాలో ఉచితంగా ఇవ్వబడును. 3 సీసాలు కొంటే 4 రిస్టువాచీలు (బొమ్మని) 4 ఉంగరాలు ఉచితం.

AMERICAN TRADING AGENCY, (T-9), AMRITSAR.

ఈ శాస్త్రాలకు కాదు!

తమరు దయచేసి లలిత కళలకు బడి పాఠశాలా అంటూ పెట్టించకండి. వాటిని ఇలాగే బ్రతకనివ్వండి. చేతనైన పోషణ మీచేతకు చేసుకోండి. శాసన సభలో కూర్చుండి, కళల జోలికిమటుకు రాకండి.

అభిలాష ఉన్న విద్యార్థి గురువును వెదుక్కుంటూ వెళతాడు.

భవనంమీద బోర్డు చూసి రాడు.

శిష్యులను వృద్ధిలోకి తీసుకు రాదలచిన ఏ ఆచార్యుడూ మీ జీతాల బిల్లులో చేరడు.

మీరు నాతో ఏకీభవించకపోయినా, ఈ రవంతమేలూ అయినా మీవంటి పెద్దలవల్ల కళలకు జరగాలని నా కోరిక.'

రత్తమ్మ వాక్యాలు బహు సరసంగా ఉన్నాయి.

సభవారూ అలాగే హర్షించారు.

కాబోయే మంత్రిగారు కించిత్ చిరాకుపడి 'బసకువచ్చి వివరంగా చెప్పి ఒప్పిస్తామగా' అన్నారు.

'తప్పకుండా దయచేయాలి' అంది రత్తమ్మ.

ఆ తరువాత పారుగూరు నుంచి వచ్చిన పడుచులు నాట్యం చేశారు. వాటి విశేషాలూ, అవి అభ్యసించేందుకు పడవలసిన శ్రమ, ఇలాటి భోగట్టా అంతా రత్తమ్మ విన్నవించింది.

ఆ కలాపం ముగిసింది.

చెన్నయ్యగారి అత్తమ్మ... మెల్లిగా లేచి నిలుచుని...

'ఓసేవ్, అమ్మాయ్ ఇలా రావే!' అని రత్తమ్మను దగ్గిరకు పిలిచి—

'ఓసి నాతల్లి, దేవుడెంత తెలివిచ్చేడే నీకు' అని చెంపలంటి...

ఒళ్లోంచి ఓ కోకా రైకాతీసి 'సలక్షై సమత్సరాలనాడు కంచిలో కొన్నా. ఒక్కసారే కట్టుకున్నా. నీవు కట్టుకోవే అమ్మా. నేను కట్టుకున్నట్టే ఉంటుంది' అంది. అందుకుని రత్తమ్మ ఆవిడకు మ్రొక్కింది.

'అమ్మాయ్, నాలంవారి లోగిలిలో అవాళ నీవు పాడావే—

జ్ఞాపకంలే—మూడు పుష్కరాలకుముందు.

రాములవారిమీద పాటమ్మా.

ఆసి నా తల్లి, ఆ. అదే!

ఒక్కసారి అల్లా ఆడవే అమ్మా' అంది.

సభలో అందరూ నవ్వారు.

రత్తమ్మ అన్నదికదా. 'పిన్నీ, నీవు అడిగావు కాని,

నాకు ఎంత వయసని.

నీ అంత.

చిన్నప్పుడూ, నీవూ చెమ్మ చెక్కా, ఒప్పుల కుప్పా, ఆడావు.

ఇప్పుడాడమంటే ఆడగలవా?

నేనూ అంతే.

ఓ విద్య కో వయసు. ఓ వయసు కో ముచ్చట.

అప్పటి మాట నీకింకా జ్ఞాపకం ఉందంటే,

గంగా-లహరి

నామీద ఇంత అపేక్ష ఉన్నవాళ్లు ఇంకా దేశంలో ఉన్నారంటే నా కింతకంటె ఏంకావాలి పిన్నీ' అంది. అత్తమ్మ పొంగిపోయి గట్టిగా కావలించుకుంది.

కరణంగారు తన ఏర్పాటు ప్రకారమే, అతిథు లందరికీ పాటసాలు చీరెలూ, అంకాలుకో సేలం చాపూ, తాంబూలంతో ఇచ్చారు. పారుగూరివారికి, ఊరివారికీ చక్రకేళీలు ఇచ్చారు.

వచ్చిన ముత్తయిదువ లందరూ రత్తమ్మకూ, ఆ పిల్లలకూ రైకల మడతలూ, కుంకుమ భరిణెలూ ఇచ్చారు. ఎడపిల్లలచేత రత్తమ్మకు మ్రొక్కించారు. ఆవిడ కన్ను చెమ్మగిలింది.

నగా నాణెంలో నలుగురిలో వెనుకంజగా ఉన్న ఆడకూతుళ్లని చేరబిలిచి తన మెళ్లో ఉన్నవి తీసి వాళ్ల మెళ్లో వేసింది.

'అమ్మా, నేనివి మొయ్యలేకుండా ఉన్నానే. మీ రుంచుకోండమ్మా' అంది. 'దేవుడి మొగం చూసి మీ కిచ్చాను. అలాగే పుచ్చుకోవాలి' అంది. కరణ మంతటి ఆసామీ..ఆహ్ అనుకుని చెయ్యెత్తి మ్రొక్కాడు.

రత్తమ్మ అందరిదగ్గరా సెలవు పుచ్చుకుంది.

సభ సర్వసమ్మతంగా ముగిసింది.

రత్తమ్మ బసకు వెళ్లింది.

తానిక్కడ అందరినీ సాగనంపి ఇంటికి చేరుకునేప్పటికి—

పంచలో ఓ పదిమంది కూర్చుని ఆలకిస్తున్నారు. లోపలనుంచి రత్తమ్మ గొంతు—తాను విన్న గొంతుకాదు—వినిపిస్తూంది.

సమీపంలో కాబోయే మంత్రిగారు కూర్చుని ఉన్నారు.

తాను గుమ్మంలోనే ఆగిపోయినాడు.

మురళీ మనోహరుడు
చిత్రం—వీరిశెట్టి అమృతరావు
(పుల్లేటికుర్రు)

అప్పటికి ఎంతసేపటినుంచి దులుపుతూందో కాని—

'ఈ కళన్నమ్ముకుంటే పొట్టా గడవలా.

గుడిసేనుకున్నాం. నీలాటివాళ్లే తడికతోసు కొచ్చారు. కాసు నీసమిచ్చారు. బయట శ్రీరంగ నీతులు చెప్పారు.

మా బాగోగులు లోకం కనుక్కుందా ?

మమ్మల్ని మనుష్యుల క్రింద జమకట్టిందా?

మరి ఇంతకాలం ఎలా బతికాం? మిమ్మల్ని నమ్ముకుని కాదు, దేవుణ్ణి నమ్ముకుని! ఈ వంక బెట్టి, ఓట్లకోసం వచ్చి ఏవో కూస్తావ్? ఛీ, ఫో.

మనిషి పశువల్లే మాజోలి కొచ్చాడు.

కర్మం గనుక పడ్డాం.

మా విద్యల జోలికొచ్చాడో చీలుస్తాం. కళల నుద్ధరించేది నీవంటి చవటలు కాదు, దేవుడు, జ్ఞాపకం ఉంచుకో. మరెక్కడన్నా ఇలా అన్నావో బత్తె ఖర్చులెట్టుకొచ్చి ఓ గుక్కబట్టిస్తా,

ఇంకా అలా కూచుంటావేం? పోయిరా. పో!'

కాబోయే మంత్రిగారు జెర్రలల్లే ప్రాకుతూ బయటికి వచ్చి తన్నుజూసి, 'లింగయ్యా! అది తాగివట్టుందిరా' అంటూ, పదంగల కో అంగేశాడు.

తాను చరచరా లోపలికి వెళ్లి 'సెబాస్, వాడు నట్టి అభాసుగాడులే, అలాగే వాగుతూంటాడు. ఖూ హోరెత్తడులే!' అన్నాడు. తనకూ ఆ వాలకం చూడగా అనుమానం గుప్పున వేసింది.

రత్తమ్మ చెంగు నోటికడ్డం పెట్టుకుని, 'ఎవరిని చూసేటిరువ వారిని చూడవద్దా అయ్యా? మా పెంపకం అదికాదా' అంది! 'మీ ఇంట్లో ఇలా చేశానని...'

తాను నవ్వి 'ఇలా చేశావని అనందిస్తున్నాను రత్తమ్మా. నిజంగా నీవంటివాళ్ల చెప్పుచేతుల్లో దేశం ఉంటే, ఇంత అరాచకం గాదు' అన్నాడు.

రత్తమ్మ నవ్వింది. మరికొంచెం దాహం పుచ్చుకుంది. తనకూ దాహమేసినట్టనిపించింది. కాని చెయి వెనకాడింది. అది గమనించి రత్తమ్మ ముక్కుమీద వ్రేలేసుకుని మ్రొక్కింది. 'అయ్యగారు మాకోసం ఎంతో అలసిపోయారు. ఖా విశ్రమించండి' అంది.

తానూ అంకాలూ అరుగుమీద వచ్చి పడుకున్నారు.

తనకు నిద్రపడితే ఒట్టూ!

వేళకు మేలుకున్నారు.బండికట్టుకు టేషన్‌కు వచ్చారు. బండి వచ్చింది. కదలబోతూంది. తామూ లోపలికి ఒక్క ఉరుకు ఉరికాడు. 'రత్తమ్మా, ఈ జన్మకు కాశీకిపోయే ప్రాప్తంలేదు. మీ ఇంట్లో ఉన్నంతసేపూ గంగ ఒడ్డున ఉన్నట్టనిపించింది! అక్కడే ఉండిపోదా మనిపించింది.'

'నేనేంత పుణ్యం చేసుకున్నా ననుకోలేదయ్యా!' రత్తమ్మ చేతులు ముకుళించి, శిరసు వంచింది.

'మీరుంటే మా ఇల్లు త్రివేణి సంగమం కాదాయా' అన్నాడు అంకాలు.

బండి వడి అందుకుంది. ★